

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్ ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా –తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

29 -10-2026 నుండి 04-11-2026

గత మూడు రోజులుగా వాతావరణం

గత **మూడు** రోజులుగా తెలంగాణలో సాధారణంగా ఎండతో కూడిన వాతావరణం కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు సుమారు 30.1 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యాయి. సగటు రోజువారీ వర్షపాతం: 2.1 మి.మీ

రానున్న ఐదు రోజుల వాతావరణ సూచన

రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలో సాధారణంగా ఎండతో కూడిన వాతావరణం కొనసాగుతుంది. అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండి, పాక్షికంగా మేఘావృతం నుంచి ఎండతో కూడిన వాతావరణం కొనసాగుతుంది.

సగటు గరిష్ట ఉష్ణోగ్రత: 30.1°C

సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత: 19°C

మొదటి రోజు (29/10/2026 08:30 గంటల నుండి 30/10/2026 08:30 గంటల వరకు)

తెలంగాణలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు గంటకు 30–40 కి.మీ. వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు సంభవించే అవకాశం ఉంది.

రెండవ రోజు (30/10/2026 08:30 గంటల నుండి 31/10/2026 08:30 గంటల వరకు)

తెలంగాణలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు గంటకు 30–40 కి.మీ. వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు సంభవించే అవకాశం ఉంది.

మూడవ రోజు (31/10/2026 08:30 గంటల నుండి 01/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.

నాలుగవ రోజు (01/11/2026 08:30 గంటల నుండి 02/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.

ఐదవ రోజు (02/11/2026 08:30 గంటల నుండి 03/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.

కూరగాయలు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తెల్లదోమ, తామర పురుగులు వంటి రసం పీల్చే పురుగుల వ్యాప్తికి అనుకూలంగా ఉంటాయి. వీటి నివారణకు పంటలో నీలం మరియు పసుపు రంగు జిగురు పటాలను ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. పురుగుల ఉధృతి ఆర్థిక నష్టస్థాయిని మించినట్లయితే, ఇమిడాక్లోప్రిడ్ 17.8 ఎస్.ఎల్. మందును 0.5 మి.లీ./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి.

- మిరప

  - ముందస్తు వర్ష సూచనల నేపథ్యంలో మిరపలో కాండం మొదలు కుళ్లు తెగులు ఉధృతి పెరి అవకాశం ఉంది. ప్రారంభ దశలో కార్బెండజిమ్ 12% + మాంకోజెబ్ 63% WP @ 2 గ్రా./లీటరు నీటికి కలిపి నేలలో డ్రెంచింగ్ చేయాలి. 15 రోజుల తర్వాత ట్రైకోడెర్మా @ 5 గ్రా./లీటరు నీటికి కలిపి డ్రెంచింగ్ చేయాలి.

  - పొలంలో నీరు నిల్వ ఉండకుండా సరైన మురుగునీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

పండ్లు

- మామిడి

  - చెట్టు బెరడులో ఉన్న తేనె మంచు పురుగులను నివారించడానికి ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.

  - పక్షి కన్ను తెగులు గమనిస్తే, కార్బెండజిమ్ మందును 1 గ్రా./లీ. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

  - పొటాషియం నైట్రేట్ (13-0-45) @ 10 గ్రా./లీ. లేదా మోనో పొటాషియం ఫాస్ఫేట్ (00-52-34) @ 10 గ్రా./లీ. నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

  - పూత వచ్చే వరకు మామిడి తోటకు నీరు పెట్టడం ఆపివేయాలి.

- జామ

  - టీ దోమ మరియు గజ్జి తెగులు సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండు పుల్లలను సేకరించి నాశనం చేయాలి. అలాగే, ల్యాంబ్డా సైహలోథ్రిన్ @ 0.5–1.0 మి.లీ./లీ. + (కార్బెండజిమ్ + మాంకోజెబ్) @ 2 గ్రా./లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

  - జామ తోటలో పండు ఈగను పర్యవేక్షించడానికి, ఎకరాకు 8–10 చొప్పున మిథైల్ యూజినాల్ లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలి.

- నిమ్మ మరియు బత్తాయి

  - వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, 'అంబే బహార్' (సాధారణ సీజన్) పంటను ప్రోత్సహించడానికి మొక్కలను నీటి ఎద్దడికి గురిచేయాలి. అదేవిధంగా, ఆఫ్-సీజన్ (హస్తే బహార్) పూతను ప్రోత్సహించడానికి ప్రతి మొక్కకు రోజుకు 39–54 లీటర్ల నీటిని అందించాలి.

  - ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గజ్జి తెగులు వ్యాప్తికి అనుకూలంగా ఉన్నందున, నిమ్మలో గజ్జి తెగులు సోకకుండా ముందుజాగ్రత్తగా కాపర్ ఆక్సీక్లోరైడ్ 50 WP @ 3 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.

తోట పంటలు, సుగంధ ద్రవ్య మరియు ఔషధ మొక్కలు

- పసుపు

  - పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా, దుంప కుళ్లిపోయే ప్రమాదాన్ని తగ్గించడానికి సరైన నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేయండి.

  - వర్షం పడుతున్నప్పుడు లేదా బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నప్పుడు ఆకులపై పిచికారీ చేయవద్దు.

  - వాస్తవ వర్షపాతం మరియు నేలలోని తేమను బట్టి నీటిపారుదలను సర్దుబాటు చేయండి. బరువైన నేలలకు 2–3 సార్లు, తేలికపాటి నేలలకు 3–5 సార్లు నీటిని అందించవచ్చు.

  - కాండం తొలిచే పురుగుల వ్యాప్తిని నియంత్రించడానికి క్లోరాంట్రానిలిప్రోల్ @ 0.5 మి.లీ./లీటరు లేదా ఫ్లూబెండియామైడ్ @ 0.3 మి.లీ./లీటరు మోతాదులో ఆకులపై పిచికారీ చేయవచ్చు.

  - కలుపు మొక్కల తీవ్రతను బట్టి ఒకసారి చేతితో కలుపు తీయవచ్చు.

- అల్లం - వాస్తవ వర్షపాతం మరియు నేలలోని తేమను బట్టి నీటిపారుదలను సర్దుబాటు చేయండి. బరువైన నేలలకు 2–3 సార్లు, తేలికపాటి నేలలకు 3–5 సార్లు నీటిని అందించవచ్చు.

- ఆయిల్ పామ్

  - రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, వర్షం పడే రోజుల్లో నీటిపారుదలను నిలిపివేసి, నమోదైన వర్షపాతం మరియు నేలలోని తేమను బట్టి మాత్రమే నీటిని అందించాలి. ఆయిల్ పామ్ తోటల్లో నీరు నిల్వ ఉండకుండా సరైన కాలువలను ఏర్పాటు చేయాలి.

  - ప్రస్తుతం నెలకొని ఉన్న ఎల్ నినో పరిస్థితుల్లో, ప్రతి ఎకరానికి నెలకు 5 కిలోల యూరియా, 3 కిలోల DAP మరియు 10 కిలోల MOP ఎరువులను ఫర్టిగేషన్ ద్వారా అందించాలి.

పూలు

- వర్షాలు ప్రారంభమయ్యే ముందే పాలంలో వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ కాలువలను శుభ్రపరచాలి. దీనివల్ల గులాబీ, మల్లె, బంతి మరియు చామంతి వంటి పూల తోటల్లో నీరు నిలిచిపోవడం వల్ల వచ్చే వేరు కుళ్లు, మొదలు కుళ్లు మరియు ఎండు తెగుళ్ల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చు.

- వర్షాల వల్ల శిలీంధ్ర (ఫంగస్) మరియు బ్యాక్టీరియా వ్యాధులు వ్యాపించి, పూలు కుళ్లిపోవడం ద్వారా రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లకుండా ఉండటానికి, పూలను పాలంలోనే వదిలేయకుండా వర్షం పడకముందే పూర్తిస్థాయిలో కోత పూర్తి చేయాలి.

- భారీ వర్షాలు కురిసిన తర్వాత లేదా పాలంలో నీరు నిలిచినప్పుడు, వేరు కుళ్లు మరియు ఎండు తెగుళ్ల నుంచి పంటను కాపాడటానికి మెటలాక్సిల్ 8% + మ్యాంకోజెబ్ 64% WP (2 గ్రా./లీటరు నీటికి) లేదా కార్బండజిమ్ 50% WP (1 గ్రా./లీటరు నీటికి) వంటి శిలీంధ్రనాశినులను వేర్ల దగ్గర నేల తడిచేలా (సాయిల్ డ్రెంచింగ్) వేయాలి లేదా ఆకులపై పిచికారీ చేయాలి.

- **రక్షిత సేద్యం (పాలీహౌస్ / షేడ్‌నెట్)**
  - ఈదురుగాలుల నుంచి రక్షణ పొందేందుకు పాలిథిన్ షీట్లు, షేడింగ్ నెట్లు మరియు సైడ్ కర్టెన్లను గట్టిగా కట్టాలి.
  - పాలీహౌస్ నిర్మాణం బలంగా ఉందో లేదో తెలుసుకోవడానికి ఫ్రేమ్ స్తంభాలు, సపోర్ట్ వైర్లు మరియు క్లాంపులను సరిచూసుకోవాలి.
  - గాలి లోపలికి ప్రవేశించి నిర్మాణాన్ని దెబ్బతీయకుండా ఉండటానికి ఆటోమేటిక్ రూఫ్ వెంట్లను (పైకప్పు వెంటిలేటర్లను) మూసివేయాలి లేదా కిందికి దించాలి.